ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
5★★★ జిల్లా వార్తలు
సోమవారం 14 అక్టోబరు 2024



ఊరూరా దసరా సందడి 8
8 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సిరిసిల్ల మానేరు తీరంలో రావణ వధ



రాంలీలకు తరలివచ్చిన ప్రజలు

అంబరాన్నంటిన సంబరాలు

- రెండు రోజులు సాగిన దసరా సందడి
- ఇంటింటా వెల్లివిరిసిన ఆనందోత్సవాలు
- భక్తి శ్రద్ధలతో శమీ పూజ
- సిరిసిల్ల మానేరు తీరంలో రాంలీల
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- పల్లెకు వచ్చిన పట్నం వాసులు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

దసరా సరదాలను నింపింది. జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రతి ఇంటా దసరా సందడి కనిపించింది. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో దసరా వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంతోపాటు పల్లెల్లో పండుగ సంబరాలతో అనందాలు వెల్లువిరిశాయి. రెండు రోజులు ఏ ఇంట చూసినా దసరా హడావుడి కనిపించింది. కుటుంబ సభ్యులు, బంధువులు ఒకచోట చేరారు. బతుకమ్మతోపాటు దసరాలను జిల్లాలో అతి పెద్ద పండుగగా పరిగణిస్తారు. దసరా వేళ విజయానికి సంకేతంగా రావణ వధ నిర్వహించారు.

చెడుపై విజయంగా భావిస్తూ జిల్లాలో రావణ వధ నిర్వహించారు. శనివారం సాయంత్రం సిరిసిల్ల మానేరు తీరంలో జమ్మిగద్దె వద్ద మొదట లక్ష్మీనర్సింహ స్వామి అశ్వవాహనంపై ఊరేగింపుగా వచ్చి శమీ దర్శనం చేశారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జమ్మి చెట్టుతో శోభాయాత్ర నిర్వహించారు. శమీ దర్శనం, రాంలీల వేడుకలకు వేలాది మంది తరలిరాగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్ర పాణి, హిందూ ఉత్సవ సమితి గౌర అధ్యక్షుడు ఆడెపు రవీందర్, అధ్యక్షుడు చేపూరి శ్రీనివాస్, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, రమణబాబు, నిరంజనచారి మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్ముల స్వరూప, కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణ, ఆకునూరి బాలరాజు, యెల్లె లక్ష్మీనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు శమీపూజ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, మాజీ చైర్‌పర్సన్ ఆడెపు రవీందర్ శ్రీరాముడి వేషధారణతో రావణ వధ వేడుకలను ప్రారంభించారు. జన సందోహం మధ్య రావన దహనం నిర్వహించారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ విజయదశమి ప్రజలందరికి సుఖసంతోషాలు కలిగించాలన్నారు. హిందూ ఉత్సవ సమితి చైర్మన్ చేపూరి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రావణ వధ కార్యక్రమాన్ని ఏటా విజయవంతంగా నిర్వహించడానికి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

శమీ..ఆయుధ పూజలు

విజయదశమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శమీ పూజలు, ఆయుధ పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వివిధ సంస్థలు, ప్రైవేటు కార్యాలయాల్లో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు, ఆయుధ పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ప్రజలు తమ ఇళ్లకు మామిడాకులు, బంతిపూల దండలు కట్టారు. గుమ్మడి కాయలు కొట్టారు. జిల్లాలోని పవర్‌లూం కార్ఖానాలు, ఫ్యాక్టరీలలో పూజ కార్యక్రమాలను చేపట్టారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయ కులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పల్లెల్లో పాల పిట్టను దర్శించుకున్నారు. పాలపిట్ట కనబడితే సంవత్సరం పొడవునా విజయాలు కలుగుతాయని శుభసూచకంగా భావిస్తారు. పాల పిట్టను చూడడానికి తరలివచ్చారు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

అశ్వయుజ శుద్ధ దశమిని విజయానికి సంకేతంగా అమ్మవారిని ఆరాధించుకుంటూ తొమ్మిది రోజులపాటు వైభవంగా సాగిన శరన్నవరాత్రి ఉత్సవాలు దసరా రోజు పూర్ణాహుతి నిర్వహించారు. శనివారం రాత్రి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అమ్మవారిని వివిధ ప్రాంతాల్లో శోభాయాత్రగా ప్రజలకు దర్శనం కల్పించారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారికి స్వాగతించారు. ఆదివారం జిల్లాలోని వివిధ మండలాల్లో శోభయాత్ర నిర్వహించారు.

పోలీసు అధికారుల ఆయుధపూజ

జిల్లా పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో దసరా సందర్భంగా శనివారం ఘనంగా ఆయుధపూజ, వాహన పూజ, శమీపూజ నిర్వహించారు. ఎస్పీ అఖిల్‌మహాజన్ పోలీస్ అధికారులు, సిబ్బందికి దసరా శుభాకాం క్షలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది చేసే ప్రతీ పనిలో విజయం సాధించాలని మరింత, మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో నేరాలను నియం త్రించడంలో జిల్లా పోలీస్ ముందంజలో ఉండా లని ఆకాంక్షించారు. దుర్గామాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీస్‌లకు ఎళ్లవేళలా ఉండాలన్నారు. విజ యానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడానికి తరతరాలుగా వస్తున్న సంప్రదా యాలను, చెడును పారదోల డానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు మధుకర్, యాదగిరి, రమేష్, సీఐలు కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సిరిసిల్లలో అశ్వ వాహనంపై స్వామివారి శమీదర్శనం



జిల్లా సాయుధ పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజలో ఎస్పీ



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



రాజన్న దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

వేములవాడ కల్చరల్, అక్టోబరు 13 : వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయం ఆలయ కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకుని, ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు పార్వతిరాజరాజేశ్వర స్వామివారలను దర్శించుకుని తరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందుల తలెత్తకుండా ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఈవోలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, గజవెల్లి రమేష్‌బాబు, సూపరిండెంట్ తిరుపతిరావు, పీఆర్వోలు ఎడ్ల శివసాయి, అశోక్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాజన్నను దర్శించుకున్న కలెక్టర్

వేములవాడ కల్చరల్, అక్టోబరు 13 : వేములవాడ రాజరాజేశ్వర స్వామిని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదివారం దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన కలెక్టర్‌కు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. విజయదశమి సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం, ప్రసాదాన్ని అందజేశారు.



ప్రత్యేక పూజల్లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 13 : ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీల్లో ప్రతిభకనబర్చిన జిల్లా విద్యార్థి ఎం.శైలేష్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ఆదివారం సిరిసిల్ల రైసింగ్ అకాడమి కోచ్ సాయితేజ తెలిపారు. ఈ నెల 4న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ - 14 బాలుర విభాగంలో క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం నుంచి ఈ నెల 17 వరకు జోగులాంబ గద్వాల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టులో శైలేష్ ఆడనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా దశరథం



దశరథంను అభినందిస్తున్న సభ్యులు

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 13 : ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా బుస్స దశరథం గెలుపొందారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం ఆర్యవైశ్య సంఘం భవనంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. పోటీలో బుస్స దశరథం, కటుకూరి శ్రీనివాస్ తుది పోరులో నిలిచారు. సంఘం జిల్లా ఎన్నికలలో మొత్తం 141 ఓట్లు ఉండగా దశరథంకు 88 ఓట్లు, శ్రీనివాస్‌కు 53 ఓట్లు వచ్చాయి. శ్రీనివాస్‌పై 35 ఓట్ల ఆధిక్యంతో దశరథం గెలుపొందినట్లు ఎన్నికల పరిశీలకులు రాజు, వెంకటేశం ప్రకటించారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దశరథంను సంఘం నాయకులు, సభ్యులు అభినందించారు.

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



స్వామివారి ఊరేగింపు

సిరిసిల్ల అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్లలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మూడు వాహనాలపై లక్ష్మీవేంకటేశ్వర స్వామి దర్శన మిచ్చారు. ఉదయం గరుడవాహనం, సాయంత్రం కాళింగ మర్ధనం, రాత్రి హనుమాంత వాహనాలపై స్వామివారు ఆలయంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్యహోమం, బలిహరణం, నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో సుందరకాండ పారాయణం, విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, భగవద్గీత పారాయణం, సుదర్శన శతకపారాయణము, లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించారు.

కళాకారులకు ప్రభుత్వం అండ



సుద్దాలలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




సుద్దాలలో నృత్యం చేస్తున్న చిన్నారులు, మహిళలు

కోనరావుపేట, అక్టోబరు 13 : తెలంగాణ సంప్రదాయాలను విదేశాలు పాటిస్తున్నాయని, ప్రాచీన కలలకు జీవం పోస్తున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాలలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, పేరల్స్ ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో 10 రోజులుగా ప్రజా కలల పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న బతుకమ్మ బోనాలు, కోలాటం శిక్షణ ముగింపు ఉత్సవంలో మాట్లాడారు. అనాదిగా వస్తున్న ఒగ్గు కథలు, కళాకారుల నాటక ప్రదర్శనలు, బోనాలు, బతుకమ్మ సంబరాలను ప్రజలు మళ్లీ ఆదరిస్తున్నారన్నారు. ప్రాచీన కలలను జీవం పోస్తున్న కళాకారులను, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన శరత్ అభినందించారు. చిన్నారులు బోనాలను నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు కచ్చకాయల ఎల్లయ్య, చేపూరి గంగాధర్, కచ్చ కాయల బాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, బొడ్డు రమేష్, ఎరవెల్లి దాసు, సంజీవ్, సుధాకర్, గంగయ్య, దేవయ్య, సుంకరి మహేష్, సుంకరి పరుశరాములు, ప్రజాప్రతినిధులు అంబోజ లక్ష్మినారాయణ, ఉప్పుల దేవలక్ష్మి, శంకర్, కాశవేని మహేష్, తదితరులు పాల్గొన్నారు.

దసరాకు రూ. 5.14 కోట్ల మద్యం విక్రయాలు

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 13: జిల్లాలో దసరా పండుగ సందర్భంగా రూ. 5.14కోట్ల మద్యం విక్రయాలు సాగాయి. జిల్లాలోని 48 వైన్స్, 8 బార్ అండ్ రెస్టారెంట్‌లు ఉన్నాయి. వీటి ద్వారా ఈ నెల 10 నుంచి 12వరకు జోరుగా మద్యం అమ్మారు. మూడు రోజుల్లోనే 4,286 లిక్కర్ బాక్స్‌లు, 10,636 బీర్ బాక్స్‌లు మద్యం ప్రియులు తాగేశారు. గత ఏడాది దసరాకు రూ. 4.82 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఈ సారి కేవలం రూ.32 లక్షల మద్యం అదనంగా కొనుగోలు చేశారు. గతంలో కంటే ఈసారి బెల్ట్‌షాప్‌ల ద్వారా మద్యం అధికంగా విక్రయించారు.

మరోవైపు గ్రామాలలో బెల్ట్‌షాప్‌ల ద్వారా యథేచ్ఛగా అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగినప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు వెల్లువెత్తాయి.



వేములవాడలో విజయదశమి వేడుకలు



ఎడ్లబండిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ కల్చరల్, అక్టోబరు 13 : వేములవాడ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం విజయదశమి వేడుకలను ప్రజలు ఉత్సాహంగా నిర్వహించారు. వేములవాడలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో భాగంగా మహాలక్ష్మీ వీధి నుంచి సుభాష్‌నగర్, కోరుట్ల బస్టాండు, రాజన్న ఆలయం, బద్దిపోచమ్మ ఆలయం మీదుగా తిరిగి మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం వరకు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లపై ఊరేగింపు నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో ప్రజలకు అభివాదం చేస్తూ ఎడ్లబండ్లపై జమ్మిచెట్టు వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందుగా సాయిబాబా ఆలయంలో శమిపూజలో పాల్గొని జమ్మిని తన మిత్రుకు పంచుతు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎండ్లబండ్ల ర్యాలీ చేపట్టారు. పట్టణ పురవీధుల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డితో స్థానిక కౌన్సిలర్‌లతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ జమ్మిచెట్టు వద్దకు చేరకున్నారు. జమ్మి పంచుతూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు, నేతలు, నాయకులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా వేడుకలు

వేములవాడ విలీన గ్రామాలైన కొనాయపల్లి, శాత్రాజుపల్లి, అయ్యోరుపల్లి, నాంపల్లి, తిప్పాపూర్ గ్రామాల్లో దసరా వేడుకలను వైభవంగా నిర్వహించారు. మండలంలోని ఆరెపల్లి, సంకెపల్లి, అనుపురం, చింతలఠాణ గ్రామాల్లో దసరా వేడుకల్లో ప్రజలు పాల్గొని సంబరాలు చేపట్టారు. నాంపల్లిలో జడల రవి, బొజ్జపల్లిలో బొజ్జ మల్లయ్య జంబి కొట్టగా పెద్ద సంఖ్యలో జనం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, మాజీ ఎంపీపీ బూర వజ్రవ్వ, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎడ్ల బండిపై మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

విషాదాంతమైన వివాహిత ప్రేమ వ్యవహారం

- రెండు రోజుల క్రితం యువకుడి హత్య - ఆత్మహత్యకు పాల్పడిన మహిళ

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబరు 13: మహిళ ప్రేమ వ్యవహారం విషాదాంతమైంది. రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. వివాహితను ప్రేమించిన యువకుడు రెండు రోజుల క్రితం హత్యకు గురికాగా... సదరు వివాహిత సైతం ఆదివారం ఆత్మహత్య చేసుకున్నది. గోదావరిఖని బాపూజీనగర్‌కు చెందిన అంజలికి సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో స్కావెంజర్‌గా పనిచేస్తున్న వడ్లాది వినయ్‌కుమార్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. అప్పటికే పెళ్ళి అయి భర్త ఇద్దరు సంతానం ఉన్న అంజలిని వినయ్‌కుమార్ రెండు నెలల క్రితం గుడిలో పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళికి ఇరుకుటుంబాలు అంగీకరించకపోవడంతో కాలనీలోని హనుమాన్‌నగర్‌లో నివసిస్తున్నారు. ఈక్రమంలో ఈనెల 10న అంజలి భర్త, సోదరుడు కాలనీలోని వినయ్‌కుమార్ ఇంటికి వచ్చి కత్తులతో దాడి చేసి హత్య చేశారు. వినయ్ కుటుంబ సభ్యులు అంజలితో పాటు వారి కుటుంబ సభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన తర్వాత ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా నల్లజర్లలో బంధువుల ఇంట్లో ఉంటున్న అంజలి ఆదివారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

ధర్మపురిలో వైభవంగా దసరా ఉత్సవాలు


శమీ వృక్షం వద్ద పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్, అధికారులు


గాలిలోకి కాల్పులు జరుపుతున్న ధర్మపురి సీఐ, ఎస్ఐ

ధర్మపురి, అక్టోబరు 13: ధర్మపురి క్షేత్రంలో దసరా ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీనృసింహస్వామి, వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి చింతామణి చెరువు గట్టు మీదుగా క్షేత్ర సమీపంలో గల నూతన జమ్మిగద్దె వరకు ఊరేగింపు జరిపారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య శమీ వృక్ష పూజలు నిర్వహించారు. పోలీస్ శాఖ పక్షాన ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ గంగుల మహేష్ గౌరవ వందనంగా తుపాకితో రెండుసార్లు గాలిలోకి కాల్పులు జరిపారు. అనంతరం స్వామి వారల సేవలను అక్కడి నుంచి కమలాహూర్ చౌరస్తా, బస్ స్టేషన్, బ్రాహ్మణ వీధి మీదుగా ఇసుక స్తంభం వరకు ఊరేగింపు జరిపారు. ఇసుక స్తంభం వద్ద గల మండపంలో ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారల సేవలను తిరిగి ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయం పక్షాన స్థానిక బస్‌స్టేషన్ ఆవరణలో ఈవో సంకటాల శ్రీనివాస్ రావణ దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రాత్రి వరకు తిలకిం చారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, టీపీసీసీ సభ్యుడు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కు రవీందర్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● శమీ పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

ధర్మపురి క్షేత్ర సమీపంలో గల జంబి గద్దె వద్ద నిర్వహించిన శమీ వృక్ష పూజల్లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతం శమీ వృక్ష పూజకు బయలు దేరిన స్వామివారల సేవను ఆయన మోసి భక్తిప్రపత్తులు చాటుకున్నారు.

● వేములవాడలో రాజరాజేశ్వరీదేవిగా అమ్మవారు

వేములవాడ కల్చరల్: వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. విజయదశమి పర్వదినాన్ని పురష్కరించుకొని శనివారం రాజరాజేశ్వరీ దేవి అమ్మవారు మహాలక్ష్మి (పాలవెల్లి) రాజరాజేశ్వరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. పార్వతిపరమేశ్వరులు, లక్ష్మీసమేతపద్మనాభస్వామి ఉత్సవమూర్తులకు అంబారీ సేవపై పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద సేవతో పట్టణ పురవీధుల్లో శమియాత్ర నిర్వహించారు. మహాలక్ష్మీ వీధిలోని జమ్మిచెట్టు వరకు ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. శమియాత్రలో భాగంగా పెద్ద సేవలో పాల్గొనేందుకు హాజరైన భక్తులు పెద్ద సంఖ్యలో పార్వతీపరమేశ్వరులను దర్శించుకున్నారు. ముందుగా ఆలయంలోని లక్ష్మీపద్మనాభ ఆలయ ప్రాంగణంలో ఆయధాలను ఒక్కచోట పేర్చి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయుధ పూజ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముందుగా రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకుని ఆయధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.


వేములవాడలో అంబారీ సేవపై ఊరేగుతున్న ఉత్సవమూర్తులు


రాజన్న ఆలయంలో ఆయుధ పూజలో పాల్గొన్న ఆది శ్రీనివాస్

అదుపు తప్పిన కారు

- రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్‌కు ఢీ


రోడ్డు కిందకు దూసుకెళ్లిన కారు

సుల్తానాబాద్, అక్టోబరు 13: సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లి వద్ద కారు వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి రోడ్డు పక్కనునన్న కల్వర్ట్‌లో పడి పోయింది. అక్కడే ఉన్న 15 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గోదావరిఖని ఎన్టీపీసీకి చెందిన పోతు అశోక్ అనే వ్యక్తి ఆదివారం ఉదయం తన కుటుంబసభ్యులను కారులో కరీంనగర్‌లో దింపి తిరిగి మధ్యాహ్నం ఎన్టీపీసీ వస్తున్నాడు. ఈ క్రమంలో సుగ్లాంపల్లి వద్ద కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టింది. షార్ట్ సర్క్యూట్ జరగకపోవడంతో ప్రమాదం తప్పింది. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

రేణికుంట టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీ

- కిలోమీటర్ మేర నిలిచిన వాహనాలు - హైదరాబాద్ వైపు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు

తిమ్మాపూర్, అక్టోబరు 13: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామం వద్ద రాజీవ్ రాహదారిపై ఉన్న టోల్‌గేట్ వద్ద ఆదివారం కిలోమేటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో కరీంనగర్ నుంచి హైదారాబాద్ వైపు వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దసరా పండగ సందర్భంగా హైదారాబాద్ నుంచి తమ స్వగ్రామాలకు వచ్చిన వారు తిరిగి ఆదివారం హైదారాబాద్‌కు పయనమయ్యారు.

కరీంనగర్ నుంచి హైదారాబాద్ వైపునకు వెళ్లే వారు ఎక్కువ ఉండడంతో వందల సంఖ్యలో వివిధ రకాల వాహనాలు రేణికుంట టోల్ గేట్ వద్ద బారులు తీరాయి. కిలోమీటర్ వరకు వాహనాలు బారులు తీరడంతో వాహనాదారులు ఇబ్బందిపడ్డారు. చివరికి సిబ్బంది టోల్ డబ్బులు తీసుకోకుండానే లైన్‌లో వచ్చినవి వచ్చినట్లు పంపించారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది.


టోల్ ప్లాజా వద్ద బారులుదీరిన వాహనాలు

దసరా వేడుకల్లో అపశృతి

- విద్యుదాఘాతంతో యువకుడి మృతి
- గ్రామంలో నిలిచిన వేడుకలు

భీమారం, అక్టోబరు 13: జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని రాగోజీపేట గ్రామంలో దసరా వేడుకల్లో శనివారం అపశృతి చోటు చేసుకుంది. గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని మహిషాసుర మర్దన కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలోనే మహిషాసురుడికి నిప్పు పెట్టే ప్రయత్నంలో విద్యుత్ తీగను గ్రామానికి చెందిన అరిసెల వెంకటేష్ (35) సరి చేసే క్రమంలో అక్కడే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు వైరు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై కుప్పకూలాడు. గమనించిన స్థానికులు వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంకటేష్ మృతితో గ్రామంలో దసరా ఉత్సవాలు ఆగిపోయాయి. మృతుడికి భార్య, కూతురు ఆద్య(10), కొడుకు ఆర్యన్(6) ఉన్నారు. మృతుడు వెంకటేష్ భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై శ్యాంరాజ్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


వెంకటేష్ (ఫైల్)

'నిత్యాన్నదానం' సరుకులు చోరీ

● కొండగట్టు అంజన్న సన్నిధిలో ఘటన
● సదరు అధికారికి మెమో జారీ

మల్యాల, అక్టోబరు 13: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థనం పరిధిలో నిర్వహిస్తున్న నిత్యాన్నపథకంకు వినియోగించే సరుకులు చోరీకి గురైనట్లు వచ్చిన ఫిర్యాదులపై అధికారులు సంబంధిత అధికారికి మెమో జారీ చేశారు. కొండగట్టులో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం పథకంలో భాగంగా అన్నదానానికి వినియోగించే సరుకులను ఈ నెల 9న ఆటోలో తరలించిన్నట్లు పలువురు దేవస్థానం అధికారులక ఫిర్యాదు చేశారు. దీంతో సీసీ కెమెరాలను అధికారులు పరిశీలించినట్లు తెలిసింది. ఈవో రామకృష్ణారావు ఆదేశాల మేరకు ఆదివారం ఏఈవో అంజయ్య అన్నదానం ఇన్‌చార్జి రాములుకు మెమో జారీ చేశారు. 24 గంటల్లోపు సంజాయిషీ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. సదరు అన్నదానం ఇన్‌చార్జి గతంలో పని చేసిన చోట ఇలాంటి ఆరోపణలు ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. అయితే అన్నదానం సరుకుల అక్రమ తరలింపుపై అధికారులు విచారణ జరిపి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎస్సారెస్పీ కాలువలో మృతదేహం గుర్తింపు

మెట్‌పల్లి రూరల్, అక్టోబరు 13: మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన సుంకేట కొండస్వామి(46)అను వ్యక్తి మృతదేహం ఎస్సారెస్పీ కాలువలో ఆదివారం గుర్తించారు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 10న ఇంట్లో ఎవరికి తెలపకుండా వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమం లో మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామసమీపంలోని ఎస్సారెస్పీ కాలువ లో సుంకేట కొండస్వామి మృతదేహం కనిపించగా కుటుంబ సభ్యులకు తెలి పారు. మెట్‌పల్లి వెళ్లి తిరిగి మెట్లచిట్టాపూర్‌కు వస్తున్న క్రమంలో వెల్లుల్ల గ్రామశివారులోని ఎస్సారెస్పీ కాలువ సమీపంలో బహిర్భుమికి వెళ్లి ప్రమాదవ శాత్తు అందులో పడి మృతి చెంది ఉంటాడని కుటుంబసభ్యులు, పోలీసులు భావిస్తున్నారు. మృతుడి కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కత్తితో దాడి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

● దసరా వేడుకల్లో ఘర్షణ

మల్యాల, అక్టోబరు 13: దసరా వేడుకల సందర్భంగా మండలంలోని ఓగులాపూర్‌లో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ కత్తులతో దాడికి దారి తీయగా ఈ ఘటనలో ఇద్దరు గ్రామస్థులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో దసరా వేడుకల్లో భాగంగా శనివారం గ్రామస్థులు శమి పూజకు వెలుతున్న క్రమంలో గ్రామానికి చెందిన రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొని వాగ్వాదం జరిగింది. రాత్రి వేళల్లో మళ్లీ ఇరువర్గాలు గొడవ పడగా ఒక వర్గానికి చెందిన ఏడుగురు వ్యక్తులు కత్తితో దాడి చేయడంతో మేరుగు మనోహర్ అనే యువకుడు కత్తిపోట్లకు గురయ్యాడు. ఇదే గొడవలో మండల మహేశ్ అనే వ్యక్తి తన కొడుకు దినేశ్ కోసం వెళ్లగా వారిపై కూడా దాడి చేయడంతో మహేశ్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఇద్దరిని చికిత్స కోసం జగిత్యాల తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు మేరుగు మనోహర్ ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు.

అలాగే మల్యాలలోని ఒర్రెగడ్డ వైన్స్ వద్ద దసరా సందర్భంగా యువకులు పరస్పరం దాడులకు పాల్పడ్డా రు. వందలాది యువకులు పోగు అయి రహదారిపైనే దాడులకు పాల్పడడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో స్వల్ప ఘర్షణలు చోటుచేసుకోగా పోలీసులు పర్యవేక్షించారు.

జగిత్యాలలో ఒకరిపై దాడి

జగిత్యాల క్రైం, అక్టోబరు 13: జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఓ హోటల్‌లో కస్టమర్‌పై నిర్వాహకులు దాడి చేసిన ఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన కిషన్ అనే వ్యక్తి జగిత్యాలలోని ఓ హోటల్‌లో టిఫిన్ చేసేందుకు వెళ్లాడు. టిఫిన్ విషయంలో నిర్వాహకులతో వాగ్వాదం జరగడంతో కిషన్‌పై దాడి చేశారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

తండ్రి వర్ధంతికి వస్తూ.. కానరాని లోకాలకు..

- అదుపుతప్పి కారు బోల్తా.. యువకుడి మృతి

ఓదెల, అక్టోబరు 13: కన్నతండ్రి వర్ధంతి కార్యక్రమానికి హాజరుకావాలనే ఆతృత కొడుకు నిండు ప్రాణాలను బలితీసుకుంది. కారులో అర్ధరాత్రి అతివేగంగా ప్రయాణిస్తున్న క్రమంలో ఘోరరోడ్డు ప్రమాదానికి గురై తీవ్రగాయాలతో యువకుడు మృతిచెందిన ఘటన జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం వడ్డిచర్లలో జరిగింది. వివరాల్లోకెళితే.. పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన నోముల రవీందర్‌రెడ్డి(32) అనే యువకుడు నల్లగొండ జిల్లా కేంద్రంలో వండర్‌వరల్డ్ పేరిట ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో నల్లగొండ నుంచి స్వగ్రామం మడకలో తన తండ్రి రాంచంద్రారెడ్డి రెండో వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరగనుండగా అక్కడికి సకాలంలో చేరుకునేందుకు తెల్లవారుజామున కారులో బయలుదేరాడు. ఈ క్రమంలో వడ్డిచర్ల శివారుకు చేరుకునే వరకు అతివేగానికి నిద్రమత్తు తోడై కారు అదుపు తప్పి రోడ్డుపక్కకు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన రవీందర్‌రెడ్డిని స్థానికులు 108 ద్వారా జనగామ ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో మృతిచెందాడు. కాగా లింగాలఘణపురం ఎస్సై శ్రవణ్‌కుమార్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. అయితే మృతుడికి తల్లి శ్రీలత, సోదరులు కిషన్‌రెడ్డి, రాజిరెడ్డిలు ఉండగా రాజిరెడ్డి వారం రోజుల క్రితమే ఉన్నత చదువుల నిమిత్తం లండన్‌కు వెళ్లడం గమనార్హం.


ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు, ఇన్‌సెట్‌లో రవీందర్‌రెడ్డి(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

శంకరపట్నం, అక్టోబరు 13: దసరా పండుగకు పెద్దమ్మ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పిన ఓ యువకుడు శనివారం శంకరపట్నం మండలం తాడికల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. పోలీసుల కథనం ప్రకారం..చిగురుమామిడి మండలం లంబాడిపల్లెకు చెందిన బండారిపల్లి వినయ్ (25) కరీంనగర్‌లో నివాసం ఉంటున్నాడు. శనివారం దసరా పండుగకు తాడికల్‌లోని పెద్దమ్మ ఇంటికి వెళ్లి వస్తానని తండ్రి రామస్వామికి చెప్పాడు. వినయ్ కరీంనగర్ నుంచి బైక్‌పై వస్తుండగా, తాడికల్ శివారులోని శివాలయం సమీపంలోని మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వినయ్ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పండుగ పూట వినయ్ మృతితో కుటుంబసభ్యులు, బంధువులు రోదనలు మిన్నంటాయి. మృతుడు వినయ్ తండ్రి రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.

భార్యను హత్య చేసిన భర్త


మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

వీర్నపల్లి, అక్టోబరు 13: మండలంలోని జవహర్లాల్ నాయక్ తండాలో భార్య గొంతుకు తాడు బిగించి భర్త హత్య చేశాడు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. జవహర్లాల్ నాయక్ తండాకు చెందిన గుగులోతు సుశీల (40)ను భర్త గుగులోతు రవి హత్య చేసి పరారయ్యాడు. రవి కొంతకాలంగా మద్యం తాగుతూ భార్య సుశీలతో గొడవ పడుతుండేవాడు. శనివారం దసరా పండగ రోజు ఆమె పిల్లలు లాల్ సింగ్ తండాలోని అమ్మమ్మ ఇంటికి వెళ్లారు. రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న భార్యను తాడుతో గొంతుకు బిగించి హత్య చేసి ఇంటి ముందర మంచంపై పడుకోబెట్టి పరారయ్యాడు. ఆదివారం ఉదయం ఇంటికి చేరుకున్న కుమారుడు సాయిచరణ్, కూతురు షర్మిల ఇంటి ఎదుట మంచంపై విగత జీవిగా పడి ఉన్న తల్లిని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న సుశీల కుటుంబసభ్యులు భర్త రవి హత్య చేసి పారిపోయాడంటూ పోలీసులకు తెలిపారు. సుశీల హత్యతో తండాలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, ఇంటి తాళాన్ని పగలగొట్టి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో పరిశీలించారు. ఇంట్లో తాడు ఉండడంతో భర్తనే తాడుతో హత్య చేసినట్లు నిర్ధారించుకొని పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.

నిందితుడు గుగులోతు రవిపై గతంలో పలు కేసులు నమోదయ్యాయి. ఇటీవల బ్లూ కోల్ట్స్ సిబ్బందిపై దాడి చేశాడు. మృతురాలి అన్న భూక్య లోక్‌నాయక్ ఫిర్యాదుతో గుగులోతు రవిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై ఎల్లాగౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్, గంభీరావుపేట ఎస్సై శివకుమార్, శిక్షణ ఎస్ఐ రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు

అప్పుల వేధింపులతో ఒకరి ఆత్మహత్య


సాయికృష్ణ (ఫైల్)

తంగళ్లపల్లి, అక్టోబరు 13: అప్పు చెల్లించాలనే వేధింపులు భరించలేక తంగళ్లపల్లి మండలం మండెపల్లి కేసీఆర్ నగర్‌కు చెందిన దుబాసి సాయికృష్ణ (27) ఉరేసుకొని శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. కేసీఆర్ నగర్‌కు సాయికృష్ణ అదే కాలనీకి చెందిన నూతి అనిల్ వద్ద రూ.20 వేలు అప్పు చేశాడు. రెండు రోజుల క్రితం అప్పు చెల్లించాలని వేధింపులకు గురిచేసి సాయికృష్ణ ఫోన్‌ను బలవంతంగా లాక్కెళ్లాడు. అవమానంగా భావించి తీవ్ర మనస్తాపానికి గురై శనివారం దసరా పండుగ రోజు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. సాయికృష్ణకు భార్య ఉదయశ్రీ, కుమారుడు ఉన్నారు. నూతి అనిల్ వేధింపులతోనే తన కుమారు డు సాయికృష్ణ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి దుబాసి విజయ పోలీసుల కు ఫిర్యాదు చేసింది. అనిల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాంమోహన్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 13: మండల కేంద్రంలో అద్దెకు ఉంటూ స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో డయాలసిస్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న కొప్పూరి మాధవ (27) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై రమాకాంత్ శనివారం తెలిపారు. మృతుడి స్వగ్రామం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ గ్రామమని పేర్కొన్నారు. ఆయన కథనం మేరకు.. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌కు చెందిన కొప్పూరి మాధవ మూడేళ్ల కిందట ఎల్లారెడ్డిపేటకు వచ్చి ఓ గదిని అద్దెకు తీసుకుని జీవిస్తున్నాడు. స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో డయాలసిస్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. అదే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మరో నలుగురు యువకులతో కలిసి గదిలో ఉంటుండేవాడు.

ఈ నెల 11న ముగ్గురు ఆసుపత్రికి వెళ్లారు. రాత్రి మాధవ ఒక్కడే తలుపునకు గడియ వేసుకుని ఉన్నాడు. అదే రోజు రాత్రి 11.30 గంటలకు విధులు ముగించుకున్న యువకుడు అభిలాష్ గదిని చేరుకుని తలుపు తట్టాడు. ఎంత పిలిచినా మాధవ తలుపులు తీయకపోవడంతో తిరిగి అభిలాష్ ఆసుపత్రికి వెళ్లి నిద్రకు ఉపక్రమించాడు. ఈ నెల 12న అనుమానం వచ్చిన గది యజమాని తలుపులు పగులకొట్టి చూసే సరికి మాధవ మృతి చెంది కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సోదరుడు శేషాద్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించామని ఎస్ఐ రమాకాంత్ వివరించారు.

● మానకొండూర్ మండలం వెల్దిలో..


త్రినాథ్(ఫైల్)

మానకొండూర్: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన ఇల్లందుల త్రినాథ్ (21) అనే యువకుడు అనుమానాస్పదస్థితిలో వ్యవసాయబావిలో పడి మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన ఇల్లందుల బాగ్యమ్మ-నాంపెల్లి దంపతులకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు త్రినాథ్ ఉన్నారు. పదో తరగతి చదివిన త్రినాథ్ ఆటో నడుపుతూ తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. శనివారం త్రీనాథ్ తన మిత్రులు రుద్రారం తిలక్, కొమ్మగల్ల కిరణ్, రామగిరి సందీప్ కలిసి ఆటో(ఏపీ15టీసీ1433)లో మండలంలోని రంగపేట గ్రామ శివారులోకి వెళ్లారు. రాత్రి వరకు అక్కడే ఉన్నారు. అనంతరం త్రీనాథ్ వ్యవసాయబావిలో పడి మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు త్రీనాథ్ బావి వద్దకు చేరుకొని స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐ లక్ష్మీనారాయణ పరిశీలించారు. బావిలో నీరు ఎక్కువగా ఉండడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. రాత్రి నుంచి తెల్లవారే సరికి బావిలోని నీరు తోడివేశారు. ఆదివారం బావిలో నుంచి మృతదేహాన్ని బయటికి తీశారు. పండుగ పూట ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

రైలు కిందపడి మేషన్ కార్మికుడి ఆత్మహత్య

ఓదెల, అక్టోబరు 13: మండలంలోని పొత్కపల్లి 29వ, రైల్వే గేట్ సమీపంలో ఆదివారం ఇదే మండలం జీలకుంటకు చెందిన రెడ్డి ఆదిత్య (30) అనే మేషన్ కార్మికుడు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యాదవ సంఘం కమ్యూనిటీ భవన్ సమీపంలో గల అప్ రైల్వే లైన్ పట్టాల మధ్యన పడుకొని తలను లైన్ పైన పెట్టిన వెంటనే అదే లైన్‌లో వస్తున్న రైలు డ్రైవర్ హారన్ కొట్టిన కూడా పక్కకు జరగకపోవడంతో రైల్ చక్రాల కింద తల నుజ్జునుజ్జయింది.

ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఇప్పటివరకు జీ.ఆర్.పి పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు. శనివారం వరకు పండుగల వేడుకల్లో కుటుంబంతో, మిత్రులతో గడిపిన ఆదిత్య మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

సినిమా షూటింగ్‌కు నాగారం గుట్ట అనువైన ప్రాంతం



ఆలయ ఆవరణలో చిన్నాను సన్మానిస్తున్న గ్రామ ప్రతినిధులు

కోనరావుపేట, అక్టోబరు 13 : సినిమా షూటింగ్‌కు నాగారం కోదండ రామస్వామి గుట్ట అనువైన ప్రాంతమని సినీ నటుడు చిన్న అన్నారు. కోనరావుపేట మండలం నాగారం గుట్టపై వెలసిన సీతారామచంద్రస్వామిని ఆదివారం దర్శించుకొని మాట్లాడారు. నాగారం గుట్ట సినిమా షూటింగ్‌లకు ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా సినీ డైరెక్టర్లు ఆంజనేయులు శ్రీకాంత్, ఫొటోగ్రాఫర్ మాసం సతీష్ రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు బొమ్మన గోపాల్ రావు, మాజీ సర్పంచ్ తీగల రవీందర్ గౌడ్, కిషన్ రావు, మూదం రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వేణు



నియామక పత్రం అందుకుంటున్న సిద్ధంశెట్టి వేణు

వేములవాడ, అక్టోబరు 13 : వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ధంశెట్టి వేణు ఎన్నికయ్యారు. సాధారణ ఎన్నికలను మరిపించే రీతిలో సాగిన ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మొత్తం 1869 ఓట్లకు 1318 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారులు తెలిపారు. సిద్ధంశెట్టి వేణుకు 652 ఓట్లు, ఎర్ర శ్రీనివాస్‌కు 479 ఓట్లు, ఐత వెంకటేశ్వర్లుకు 102 ఓట్లు, దైత సతీశ్ కుమార్‌కు 81 ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారులు తెలిపారు. సిద్ధంశెట్టి వేణు తన సమీప అభ్యర్థి ఎర్ర శ్రీనివాస్‌పై 173 ఓట్ల ఆధిక్యతతో అధ్యక్షుడిగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు మదన్‌మోహన్, మహేశ్ తెలిపారు. వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సిద్ధంశెట్టి వేణును స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

గంభీరావుపేట, అక్టోబర్ 13 : గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న గుగులోతు రాఘవ అనే విద్యార్థి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 4న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 క్రికెట్ ఎంపికలో రాఘవ ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. అండర్ 14 క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రాఘవ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు దాని నరేష్ తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంటి గంగారాం అభినందించారు.

నిమజ్జనానికి తరలిన దుర్గామాత

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 13: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో దుర్గ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గా మాతను తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధల నడుమ కొలిచారు. అమ్మవారిని ప్రత్యేక వాహనంలో ప్రతిష్ఠించి శోభాయాత్ర నిర్వహించారు. ఆలంపూర్ జోగులాంబదేవీ సమీపంలోని తుంగభద్ర నదిలో నిమజ్జనం చేసేందుకు సమితి సభ్యులు తరలి వెళ్లారు.

చదువే సమస్యలకు పరిష్కారం

గంభీరావుపేట, అక్టోబరు 13 : చదువే సకల సమస్యల పరిష్కారమని ఎక్సైజ్ సీఐ, నర్మాల వ్యాస్తవ్యుడు మరాటి చంద్రశేఖర్ అన్నారు. గంభీరావుపేట మండలం నర్మాల లో ఇటీవల పలువురు యువతి, యువకులు ఆయా రంగాల్లో ఉద్యోగాలు సాధించగా, వారికి వారి తల్లిదండ్రులకు మరాటి పరివారం తరపున ఆదివారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ఎదుగుదలకు స్వయం క్రమ శిక్షణ పాటించాలన్నారు. ఏఈఈ రంగినేని పల్లవి, సీఐఎస్‌ఎఫ్‌జవాన్ అంగూరి బాలనర్సు, ఆర్మీ కస్తూరి వంశీ, పోలీస్ కానిస్టేబుల్ పాక వేణుయాదవ్, ఆర్మీ జావాన్ పాక రంజిత్‌యాదవ్, ఉపాధ్యాయుడు తొట్ల కుమార్‌యాదవ్, ఉపాధ్యాయులు చింతల విద్యారాణి, వైద్యురాలు ఎండ్రాల అనన్య, సీఏఐసీఐ జోనల్ మేనేజర్ పసుపూని శ్రీ లేఖ ఉన్నారు. ఎంఈవో గంగారాం, స్థానిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజు, గ్రామ అభివృద్ధి కమిటీ చైరన్‌నర్సింలు, సామాజిక సేవ కర్త బొంగు మల్లేశం, నాయకులు తిరుపతి, రాజు, రమేష్, శ్రీరాములు, అంజనేయులు, కిషోర్, సత్యనారాయణ, మహేష్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

ఐకమత్యంతో సమస్యలు పరిష్కారం

ఇల్లంతకుంట, అక్టోబరు 13: ఐకమత్యంతో సమస్యలు పరిష్కారం అవుతాయని రెడ్డిసంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ భూంపెల్లి రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని పొత్తూరులో ఆదివారం రెడ్డిసంఘం అధ్యక్షుడు భూంపెల్లి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతీ సభ్యుడు సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఐకమత్యంతో ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు భూంపెల్లి రవీందర్‌రెడ్డి, యువజన సంఘ అధ్యక్షుడు వడియాల సాయిచరణ్‌రెడ్డి,లక్ష్మారెడ్డి, కిష్టారెడ్డి, మల్లారెడ్డి, వేణురెడ్డి, శశిధర్‌రెడ్డి, మునీందర్‌రెడ్డి, అర్‌సీరెడ్డి, ఆనందరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ భావాల వ్యాప్తిలో ఆర్‌ఎస్‌ఎస్ కీలక పాత్ర



ఇల్లంతకుంటలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తల పథసంచలన్

ఇల్లంతకుంట, అక్టోబరు 13: జాతీయ భావాల వ్యాప్తిలో ఆర్‌ఎస్‌ఎస్ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆర్‌ఎస్‌ఎస్ కరీంనగర్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ రాంప్రసాద్, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెరుకు పవన్‌శర్మ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో కార్యక్రమాలు నిర్వహించారు. పురవీధులలో గణవేష్‌దారి స్వయంసేవకులు పథసంచలన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ ప్రారంభించి వంద సంవత్సరంలోకి అడుగుపెట్టడం అభినందనీయమన్నారు. నైతిక విలువలు పెంచడంతో పాటు ధర్మాన్ని సూచిస్తుందన్నారు. జిల్లా శారీరక్ ప్రముఖ్ ఎలిగేటి వంశీకృష్ణ, జిల్లా పర్యావరణ సంయోజక్ బత్తిని ఆంజనేయులు, ఖండ కార్యవాహ్ తాటిపెల్లి మహేష్, మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య, కట్ట ఎల్లారెడ్డి, వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్, వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు ఏగుర్ల శ్రీనివాస్, ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కెం నాగరాజు, ఏనుగుల శ్రీనివాస్, నార్ల రాంకిషన్, ఈదుల రవీందర్‌రెడ్డి, ధనుంజయ్, శ్రీకాంత్, అజయ్, సాగర్, బాలకృష్ణ, దుద్దెడ రాజు, గోపాలచారి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడి కుటుంబానికి పరామర్శ

ఇల్లంతకుంట, అక్టోబరు 13: బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఫసియొద్దీన్ కుటుంబాన్ని బీటీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బెంద్రం తిరుపతిరెడ్డి పరామర్శించారు. ఫసియొద్దీన్ గుండెపోటుతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న తిరుపతిరెడ్డి రూ 5వేల ఆర్థిక సహాయం అందించాడు. నాయకులు హరీష్, మహేందర్, పర్శరాం, రాజు, బాను, శ్రీనివాస్ ఉన్నారు.

ఊరూరా దసరా సందడి

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఎల్లారెడ్డిపేట దసరా వేడుకల్లో ప్రజలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 13: విజయ దశమి వేడుకలు ఎల్లారెడ్డిపేట మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతోపాటు గ్రామాల ప్రజలు ఉదయం నుంచే వేడుకలు నిర్వహించారు. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌ఐ రమాకాంత్, సిబ్బంది ఆయుధ పూజ నిర్వహించారు. గ్రామాల్లో వాహన పూజలు చేసేందుకు ఆలయాల వద్ద వాహనదారులు బారులుదీరారు. ఆయా గ్రామాల్లో సాయంత్రం శమిపూజలు నిర్వహించారు. దేవతామూర్తులను రథంపై ప్రతిష్ఠించి ఊరేగించారు. పలు గ్రామాల్లో రావణ దహనం చేశారు. పలు గ్రామాల్లో యువకులు నృత్యం చేస్తున్న క్రమంలో ఇరు వర్గాల నడుమ ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు, వివిధ కుల సంఘాల పెద్దలు కల్పించుకుని ఇరు వర్గాల వారిని శాంతింపజేశారు. పలు గ్రామాల్లో ఎస్‌ఐ రమాకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. తహసీల్దార్ రాంచంద్రం, సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌ఐ రమాకాంత్, ప్యాక్స్ చైర్మన్లు కృష్ణారెడ్డి, సుధీర్‌రావు, మోహన్ రెడ్డి,బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దుర్గామాత శోభాయాత్ర ఆదివారం రాత్రి వైభవంగా కొనసాగింది. స్థానిక దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో యాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, చిన్నారులు, యువతులు, మహిళల కోలాటాలు, నృత్యాల నడుమ ముందుకు సాగారు. జగజ్జననీకి జనం నిరాజనం పలికారు. ఎస్పీ అఖిల్‌మహాజన్ యాత్రలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌ఐ రమాకాంత్ ఉన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు రాజరాజేశ్వర దేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో దేవీని కొలిచారు. ఆయా గ్రామాల్లోని ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత సన్నిధిలో లడ్డు, కలశంకు వేలం పాటలు నిర్వహించారు.

ఎల్లారెడ్డిపేట మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గా దేవీ సన్నిధుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు.

ఇల్లంతకుంట: దసరా వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. వివిధ గ్రామాలలోని కూడళ్లలో ఉన్న సారగమ్మ, మైసమ్మల వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దప్పుచప్పుల్ల మధ్య జమ్మిచెట్టు వద్దకు పోయి యువకులు పోటీపడి ఆకులను తెంపుకున్నారుజ జమ్మి ఆకులను బంగారంగా భావించి ఒకరి కొకరు పెట్టుకొని అభినందనలు తెలుపుకున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు లేకపోవడంతో పలు గ్రామాలలో ఏర్పాట్లు నామ మాత్రంగా జరిగాయి. దసరా సందర్భంగా అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు.

గంభీరావుపేట : గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో బాగంగా అమ్మవారి నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా సాగింది. అనంతరం గ్రామ సమీప చెరువుల్లో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వేములవాడ టౌన్: వేములవాడ మున్సిపల్ విలీన గ్రామంలోని నాంపల్లి దుర్గమాత అమ్మవారి వద్ద పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ బీరెడ్డి సల్మాన్‌రెడ్డి, కౌన్సిలర్ నీలం కళ్యాణిశేఖర్, మాజీ సింగిల్విండో చైర్మన్ నీలం శ్రీనివాస్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్, కాశ శ్రీనివాస్, దండుగు తిరుపతి, చిలివేరి శ్రీనివాస్, నీలం గురువయ్య, రాగిరి నాగరాజు, సిలివేరి సత్తయ్య జడల అనిల్‌యాదవ్, చిలివేరి చిన్న శ్రీనివాస్, జడల నర్సయ్య తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ప్రజలు విజయదశమి నిర్వహించారు. బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు, ప్రజాప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మండలంలో దసర పండుగ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం దుర్గమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకరికొకరు దసర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తంగళ్లపల్లిలో లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయం సమీపంలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో రావణ దహనం చేపట్టారు. మర్కెట్ కమిటీ చైర్మన్ వెలుపుల స్వరూప తిరుపతిరెడ్డి, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడ్మాల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జల్గం ప్రవీణ్, ప్యాక్స్‌చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ ఎగుమామడి వెంకటరమణరెడ్డి, చెన్నమనేని ప్రశాంత్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకర్ రాజన్న, అంకారపు రవీందర్, రాపెల్లి ఆనందం పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: తొమ్మిది రోజులపాటు వివిద అలంకరణలో భక్తుల పూజలు అందుకున్న దుర్గాదేవి నిమజ్జన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగించారు. హిందువాహిణి ఉత్సవసమితి అధ్యక్షుడు గొడుగు హరికుమార్, యువజన సంఘాల అధ్యక్షుడు ఉప్పల అమరేందర్, అర్చకులు రాజేశ్వరశర్మ, ఎస్సీ సంతోష్ పాల్గొన్నారు.

చందుర్తి : చందుర్తి మండలంలో పలు గ్రామాల్లో దసరా పండగ శనివారం ఘనంగా జరుపుకున్నారు. అయా గ్రామాల్లో జమ్మి వృక్షం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. చందుర్తిలో సీతారామస్వామి వారలను అశ్వవాహనంపై ఊరేగించారు. బండపల్లిలో పల్లకి సేవ నిర్వహించారు. మాజి ప్రజా ప్రతినిధులు నాగం కుమార్, సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, పులి రేణుక సత్యం, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ పాల్గొన్నారు.

చందుర్తి మండలం లింగంపేటలో శనివారం చార్వాక బుద్ధ విహార్ ఆధ్వర్యంలో అశోక విజయదశమి వేడుకలను శనివారం నిర్వహిం చారు. జెండాను ఫౌండేషన్ చైర్మన్ దప్పుల అశోక్ ఆవిష్కరించారు. చార్వాక ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ దప్పుల లక్ష్మి, బుద్ధిష్ట ఉపవాసకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంతోపాటు వివిద గ్రామాలల్లో శనివారం దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రుద్రంగి మండల కేంద్రంతో పాటు వివిద గ్రామాల్లో శనివారం దసరా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ జడ్పీటీసీగట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మంచె రాజేశం, గండి నారాయణ, కేసిరెడ్డి నర్సరెడ్డి, కోమిరె శంకర్, సామ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట శోభాయాత్రలో ఎస్పీ అఖిల్‌మహాజన్



మల్లాపేటలో చల్మెడ లక్ష్మీనరసింహారావు, రాజేశ్వరరావు



చందుర్తిలో దసరా వేడుకలు



రుద్రంగిలో దసరా వేడుకల్లో నాయకులు



ఇల్లంతకుంటలో దసరా వేడుకలు



తంగళ్లపల్లిలో...



వేడుకల్లో పాల్గొన్న నాయకులు

తహసీల్ కార్యాలయంలో అవినీతిపై విచారణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 13 : సిరిసిల్ల తహసీల్ కార్యాలయంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, దీనిపై విచారణ చేపట్టాలని అఖిల పక్షం పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ తొమ్మిది సంవత్సరాల పాలనలో రెవెన్యూ అధికారులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించలేదన్నారు. జిల్లాలోని తహసీల్ కార్యాలయాల్లో అనేక తప్పుడు రికార్డులను అధికారులు సృష్టించారన్నారు. రెవెన్యూ అధికారుల అవినీతిని నిరూపించడానికి ఆధారాలతో తాము మాట్లాడతున్నామన్నారు. చిన్న బోనాలకు చెందిన కొందరు గజం భూమి లేకున్నా తప్పుడు రికార్డులను సృష్టించి సిరిసిల్ల తహసీల్ కార్యాలయం అధికారులు 9వ ప్యాకేజీ కింద నష్టపరిహారంగా దాదాపు రూ.3కోట్ల కుంభకోణం చేసినట్లు తెలిసిందన్నారు. 2018లో గజం భూమి లేని ఓ వ్యక్తి చనిపోగా 2020లో ఆయనకు ఏడు గుంటల భూమి ఉందని సిరిసిల్ల తహసీల్ అధికారులు సర్టిఫికెట్లు ఇచ్చారని ఆరోపించారు. జిల్లాలోని అన్ని మండలాలలో తహసీల్ కార్యాలయాలలో జరుగుతున్న అవినీతిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ నెల 18న అఖిల పక్షం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మాలమహనాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, మాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ తుంగ శివరాజ్, టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గం నాయకుడు రిక్కమల్ల మనోజ్, జిల్లా పరిరక్షణ వేదిక కన్వీనర్ బస్సు వేణు, సీపీఐ జిల్లా నాయకుడు సోమ నాగరాజు, దళిత సంఘాల నాయకులు నీరటి సుధీర్, దాసరి ప్రవీన్, మూషం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో న్యాయాధికారి పూజలు

మల్యాల, అక్టోబరు 13: కొండగట్టు ఆంజనేయస్వామిని ఆదివారం ఎస్సీ, ఎస్టీ సెసన్స్ కోర్టు న్యాయాధికారి శ్రీమతి ఏ.నీరజ దంపతులు దర్శించుకు న్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ సిబ్బంది అశోక్ శేషవస్త్రాలతో సత్కరించారు. దసరా సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా అంజన్నను దర్శించుకున్నారు

● వాహన పూజల ఆదాయం రూ.3.37లక్షలు

కొండగట్టు అంజన్న సన్నిదిలో దసరా సందర్భంగా మూడు రోజుల పాటు వేలాది వాహనాలకు పూజలు నిర్వహించగా వాటి ద్వారా దేవస్థానానికి రూ.3లక్షల37వేల900 ఆదాయం వచ్చింది. గతేడాది దసరాకు నిర్వహించిన వాహనపూజల ద్వారా రూ.2లక్షల 67వేల 600 సమకూరగా ఈ సారి రూ. 70వేల300 అదనంగా వచ్చినట్లు ఈవో రామకృష్ణరావు పేర్కొన్నారు.

బెహరాన్‌లో బతుకమ్మ సంబరాలు

మెట్‌పల్లి టౌన్, అక్టోబరు 13: పద్మశాలి సమాజ్ బెహరాన్ ఆధ్వర్యంలో ఈ నెల 11న బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెహరాన్‌లో కన్నడ భవన్‌లో ఆడిటోరియంలో బతుకమ్మ వేడు కలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయా లు ఉట్టిపడేలా మహిళలు బతుకమ్మ సంబరాలను జరిపారు. ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంప్రదాయాలను ఇక్కడ పుట్టి పెరిగిన వారికి తెలిసేల ప్రతి యేడు బతుకమ్మతో పాటు తె లుగు పండుగలను ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.

ఘాట్ రోడ్డు వద్ద కమాన్ ప్రారంభం

బీర్‌పూర్, అక్టోబరు 13: మండల కేంద్రంలోని ఘాటు రోడ్డు వద్ద ఇటివల మున్నూర్ కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమాన్‌ను ఆదివారం మండలంలోని మున్నూరు కాపు సంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కమాన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మాజీ ఉ ప సర్పంచ్ హరీష్, ఎనుగుమట్ల శ్రీనివాస్, అప్పాల జలందర్, ఎనుగుమట్ల రాజేశం, రామకిష్టు గంగాధర్ పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పని చేయాలి

మెట్‌పల్లి టౌన్, అక్టోబరు 13: ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలలో ప్రజలకు, ప్రభుత్వా నికి వారధులల ఉపాధ్యాయులు పని చేస్తా రని, విద్యార్థులకు ఉత్తమ బోధన చేసి విద్యా ర్థులను తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ నాయ కులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివా రం డీఎస్సీలో జిల్లా స్థాయి ర్యాంక్‌లు సాధిం చిన ఉపాధ్యాయులను ఆయన పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యా యుల పాత్ర కీలకమన్నారు. నూతనంగా ఉ పాధ్యాయ కొలువులు సాధించిన అభ్యర్థుల ను ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరం, పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, నాయకులు మార్గం గంగాధర్, పిప్పెర రాజేష్, మర్రి సహదేవ్ పాల్గొన్నారు.

మౌంట్ పటాల్స్‌ను అధిరోహించిన సన్నిత



సన్నితను అభినందిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబరు 13 : హిమాచల్ ప్రదేశ్ 4250 మీటర్ల ఎత్తు కలిగిన మౌంట్ పటాల్స్ పర్వతాన్ని వేములవాడ పట్టణానికి చెందిన పులి సన్నిత అధిరో హించారు. వేములవాడ పట్టణానికి చెందిన పులి రామ్‌గోపాల్ సుధారాణి దంపతుల కుమార్తె పులి సన్నిత మాదకద్రవ్యాల నివారణ అనే థీమ్‌తో ఇంటర్నేషనల్ మౌంటెనీర్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మౌంట్ పటాల్సు పర్వతాన్ని 12 గంటల్లో అధిరోహించారు. ఈ సందర్భంగా సన్నితను వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం సన్మానించారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులి ప్రసన్న హరికృష్ణ, ఉపాధ్యా యులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, సలావుద్దీన్, శ్రీనివాస్, తిరుపతి, మల్లేశం, నాయకులు సంఘ స్వామి, చంద్రమోహన్, స్వామి తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గంభీరావుపేట ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



చందుర్తిలో..

గంభీరావుపేట/చందుర్తి, అక్టోబరు 13: చందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1992-93 చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆకట్టుకుంది. 32 సంవత్సరాల క్రితం 10వ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి పాఠశాల వేదికైంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువులు పి.సుదాకర్, లింగారెడ్డి, రఘుపతిరావు, సీహెచ్ ప్రభాకర్, శంకరయ్యను సన్మానించారు. పూర్వ విద్యార్థులు చందనగిరి హరికృష్ణ, లింగాల లింగయ్య, గాజుల రామస్వామి, ఎడ్ల కిషన్, ఎండి హైమద్, గుమ్మడి రాజశేఖర్, ముస్కు మల్లారెడ్డి, నేరేళ్ల నర్సయ్య, కట్కం రాజేశం, గుగ్గిళ్ల గంగాధర్, శ్రీనివాస్, చిరుత చొక్కయ్య, ద్వారాకరెడ్డి, స్రవంతి, భూలక్ష్మి పాల్గొన్నారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీటూపీజీ క్యాంపస్‌లో ఆదివారం 2003 - 2004 సంవత్సరం టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వీళ్లంతా బాలుర బాలికల సెకండరీ పాఠశాల, విజ్ఞాన్ విద్యాలయంలో చదువుకున్నారు. 20 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థులు ఒకే చోట చేరి, ఆత్మీ యంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.